ఉచిత వైద్య శిబిరం



కీసర: దమ్మాయిగూడలోని 8వ వార్డులో వేదాద్రినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అకుల భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ ఏఎస్‌రావు నగర్‌కు చెందిన వనజా ఆసుపత్రి సౌజన్యంతో వైద్య శిబిరం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కౌన్సిలర్ స్వప్న హరిగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన రవికుమార్‌కు రూ.48 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తన నివాసంలో అందజేశారు. మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

వారాంతపు సంత

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వారం కూరగాయలు, ఇతర సామగ్రి విక్రయించే వారంతపు సంతల సమాచారం ఈ విధంగా ఉంది. సోమవారం రైల్వే స్టేషన్ రోడ్డు (పోలీస్ క్వార్టర్స్ రోడ్డు), అత్వెల్లి, రాఘవేంద్రనగర్ కాలనీ, మంగళవారం ఉమానగర్, కేఎల్‌ఆర్ విజయానగర్, బుధవారం ఎన్‌జీఓస్ కాలనీ(మేడ్చల్), గురువారం వీకర్ సెక్షన్ కాలనీ (జెడ్పీహెచ్ఎస్ స్కూల్ వద్ద), శుక్రవారం సూర్యనగర్, చంద్రానగర్, శనివారం హౌజింగ్‌బోర్డు కాలనీ, కిష్టాపూర్, చెక్‌పోస్టు, ఆర్టీసీ కాలనీ, ఆదివారం ప్రధాన మార్కెట్‌లో ఉంటాయి.

వేడుకగా మల్లన్న కల్యాణం



పోచారం: ప్రతాపసింగారంలో మల్లికార్జున స్వామి కల్యాణమహోత్సవం ఆదివారం వేడుకగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి పాల్గొని స్వామివారికి ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ బీ– బ్లాక్ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, నాయకులు బద్దం కుమార్, చంద్రమౌళి, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణులకు కేటీఆర్ అభివాదం



శామీర్‌పేట పెద్దచెరువు వద్ద కార్యకర్తలకు అభివాదం చేస్తున్న కేటీఆర్

శామీర్‌పేట్: మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం హైదరాబాద్ నుంచి సిరిసిల్ల నియోజకవర్గానికి వెళ్తూ మార్గమధ్యంలోని శామీర్‌పేట పెద్దచెరువు వద్ద రాజీవ్ రహదారిలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికారు.

రంజాన్ కిట్ల పంపిణీ



మేడ్చల్: రంజాన్ పండగ సందర్భంగా పట్టణంలోని పలువురు ముస్లింలకు పట్టణ కాంగ్రెస్ నాయకుడు రామన్నగారి రాఘవేంద్రగౌడ్ రంజాన్ కిట్లను అందజేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన 300 మంది పేద ముస్లింలకు సొంత ఖర్చులతో కిట్లను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాపాలనలో పేదలకు సముచిత స్థానం

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్
- జవహర్‌నగర్ నుంచి ఘట్‌కేసర్ వరకు 100 ఫీట్ల రోడ్డు వరకు..
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



జవహర్‌నగర్ విజయోత్సవ ర్యాలీలో కాంగ్రెస్ నేతలు

జవహర్‌నగర్: బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత దేశ చరిత్రలోనే చరిత్రాత్మకమని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ జవహర్‌నగర్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌నగర్ నుంచి బాలాజీనగర్ వరకు విజయోత్సవర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలుచేసి తీరుతామన్నారు.

నిరుపేదలకు అండగా..

జవహర్‌నగర్‌లో అత్యధికశాతం నిరుపేదలు ఉన్నారని, వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. గతంలో అధికార దాహంతో కబ్జాలకు పాల్పడిన వారు కాంగ్రెస్ పార్టీపై అసంబద్ధ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అనంతరం బాలాజీనగర్‌లోని అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మేయర్ శాంతికోటేష్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకుడు గోనె మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినయ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు విజయ, సీనియర్ నాయకులు సదానంద్, భాస్కర్, రాజుయాదవ్, శ్రీనివాస్, శంకర్ తదితరులున్నారు.



బాలాజీనగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వజ్రేష్‌యాదవ్

పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి



ఎంపీ ఈటలకు మెమొంటోను అందజేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

అల్వాల్: పద్మశాలీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం అల్వాల్‌లోని శోభాగార్డెన్‌లో జరిగిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల కాలికి ముల్లు గుచ్చుకుంటే పన్నుతో తీసేవాడే నిజమైన నాయకుడన్నారు. పద్మశాలీల సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో పద్మశాలీ భవనాలు కట్టుకునే వారికి సగంలో ఆగిపోతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. తనపై ఉన్న విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయ ఎదుగుదల కోసం పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని పద్మశాలీ సంఘం నాయకులు ఎంపీని కోరారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్‌ను పద్మశాలీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలు భానుక నర్మద, సాంబయ్య, మల్లేష్, ప్రతాప్, అశోక్, తమ్మల నాగేందర్ తదితరులున్నారు.

అదనపు గదులు ప్రారంభం

మల్లాపూర్: నాచారం పారిశ్రామికవాడలోని సాధన దివ్యాంగుల పాఠశాలలో నవదీప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన రెండు తరగతి గదులను ఆదివారం ఫౌండేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ ప్రారంభించారు. మా కౌన్సిలింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ టేబుల్స్, ఫ్యాన్స్, చైర్లను అందజేశారు. వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు సాధన సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో సంస్థకు సహకారాలు అందిస్తామన్నారు. సాధన సంస్థ డైరెక్టర్ సురేఖారెడ్డి, సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, నవదీప్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులున్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఉప్పల్: చలివేంద్రాలు వేసవిలో పాదాచారులు దాహార్తిని తీర్చుతాయని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిలుకానగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రారంభ రోజు మజ్జిగ వితరణ చేశారు. ఆగంరెడ్డి, బజారు జగన్, బాలరాజు, స్థానికులు, కాంగ్రెస్ నేతలు తదితరులున్నారు.

సోలార్ ప్యానెళ్లతో అధిక ప్రయోజనాలు

ఉప్పల్: సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుతో అధిక ప్రయోజనాలు ఉన్నాయని, ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని అపురూప జగపతిహైట్స్ అపార్టుమెంట్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యుత్‌కు ప్రత్యామ్నాయ మార్గం సోలార్ ప్యానల్ ఏర్పాటు ఒక్కటే మార్గమని చెప్పారు. సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి రాయితీలు ఇస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అపార్ట్‌మెంట్ అధ్యక్షులు సుబ్బలక్ష్మి, అసోసియేషన్ ప్రతినిధులు, అపార్టుమెంట్ వాసులు తదితరులున్నారు.



సోలార్ ప్యానెల్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి

రహదారులపై బురద తొలగింపు



మల్కాజిగిరి: వర్షం కారణంగా ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. నాలాల్లో డీసిల్టింగ్ చేయకపోవడంతో మురుగు, బురద రహదారులపై చేరుకుంది. స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ మున్సిపల్ సిబ్బందితో కలిసి రోడ్లపై ఉన్న బురదను తొలగించే పనులు చేపట్టారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..వేసవిలో ఆకస్మిక వర్షంతోనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటి నుంచే నాలాల్లో డీసిల్టింగ్ చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించామన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలో అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చబొల్లారం డివిజన్‌లో డ్రైనేజీ తదితర సమస్యలతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్‌ఎస్ నేత నర్ల నరేష్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. మచ్చబొల్లారం డివిజన్‌లోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. వేణుగోపాల్, శ్రీనివాస్, శ్రీరాములు, అంజిరెడ్డి, సాత్విక్, రోహిత్, అభిలాష్, అర్జున్, బీఆర్‌ఎస్ నేతలు తదితరులున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌పై ఫోకస్

- రూ. 25 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా
- వచ్చిన దరఖాస్తులు 17,705
- 25 శాతం ఫీజు రాయితీపై ముమ్మర ప్రచారం



బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తుదారులు

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్)పై అధికారులు ఫోకస్ పెట్టారు. మొత్తం దరఖాస్తులు 17,705 రాగా, వాటిపై అధికారులు పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టి ఎల్‌ఆర్‌ఎస్‌ను కట్టించేందుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో వార్డు ఆఫీసర్లను టీమ్‌లుగా ఏర్పాటు చేసి వారికి డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించారు. దరఖాస్తుదారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తూ.. 25 శాతం రాయితీపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో చాలా మంది ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులు ఫీజు చెల్లించేందుకు ముందుకొస్తున్నారు. గ్రామపంచాయతీ లేఅవుట్లకు ఎల్‌ఆర్‌ఎస్... గతంలో గ్రామపంచాయతీలుగా ఉన్నప్పుడు పంచాయతీ లేఅవుట్లు చేశారు. 2020లో రూ.1000 చెల్లించిన వారికి, రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించే క్రమంలో ఎల్‌ఆర్‌ఎస్‌ను తీసుకొచ్చింది. దీంతో బోడుప్పల్‌కు చెందిన 17,705 మంది ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వాటిలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ఆమోదం పొంది ఫీజు కట్టమని చెప్పినవి 913 ఉన్నాయి. పరిశీలన చేయకుండా ఫీజు చెల్లింపునకు 6,375 ఆమోదం పొందాయి. 4,623 అనర్హత దరఖాస్తులు వచ్చాయి. వక్ఫ్ బోర్డు పరిధి, చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, ప్రభుత్వ స్థలాలు, కోర్టు కేసులు, ఇతర భూముల కింద మిగతావి ఉన్నాయి.

విస్తృత ప్రచారం..

బోడుప్పల్ నగర పాలక సంస్థ ఉన్నతాధికారులు ఎల్‌ఆర్‌ఎస్‌పై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. అధికారులు, సిబ్బందిని టీమ్‌లుగా ఏర్పాటు చేసి ఫోన్ల ద్వారా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులకు సమాచారం ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 31వ తేదీ వరకు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు పూర్తిస్థాయిలో చెల్లించిన వారికి 25 శాతం రాయితీ ప్రకటించింది. దీంతో ఫ్లెక్సీలు, బ్యానర్లతో ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం రూ. 25 కోట్లు వస్తుందని అధికారుల అంచనా. సోమవారం వరకు రూ.11 కోట్లు వచ్చినట్లు ప్రభుత్వ రికార్డుల ద్వారా తెలుస్తోంది.

గడువును పెంచాలని విన్నపం..

ఎల్‌ఆర్‌ఎస్ ఫీజ్ చెల్లింపు గడువును మరికొంత కాలం పెంచాలని పలువురు దరఖాస్తుదారులు కోరుతున్నారు. 2024–2025 ఆర్థిక సంవత్సరం చివరిమాసం కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఉంటాయని, ప్రభుత్వం చొరవ తీసుకుని మరికొంత గడువును పెంచాలని కోరుతున్నారు. అంతే కాకుండా ఎల్‌ఆర్‌ఎస్ పెద్ద మొత్తంలో డబ్బు వ్యవహారం కావడంతో కట్టలేని పరిస్థితిలో ఉన్నామని, కొంత కాలం వెసులుబాటు కల్పించాలని, పలువురు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులు కోరుతున్నారు.

సకాలంలో చెల్లించండి.. రాయితీని పొందండి..



ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశాన్ని కల్పించింది. సకాలంలో ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించి, 25 శాతం రాయితీని పొందండి. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు విషయంలో చిన్న, చిన్న టెక్నికల్ సమస్యలు తలెత్తుతున్నాయి. దరఖాస్తుదారులకు ఎలాంటి సందేహాలు, అపోహలు ఉన్నా నగర పాలక సంస్థ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి వాటిని నివృత్తి చేసుకోవాలి.

– శైలజ, కమిషనర్ బోడుప్పల్

వీరనారి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయం

జవహర్‌నగర్: వీరనారి చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తి నేటితరం యువతకు ఆదర్శమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ఆదివారం మాడేలయ రజకసంఘం అధ్యక్షుడు నర్సింహ్మా ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా.. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. జవహర్‌నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, మాజీ మేయర్ శాంతి, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, రజకసంఘం సభ్యులు భాస్కర్, రమేష్ తదితరులున్నారు.



విగ్రహావిష్కరణలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ వజ్రేష్‌యాదవ్ కాంగ్రెస్ నేతలు

ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక

కీసర: మత సామరస్యానికి ప్రతీకగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం కీసరలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, నాయకులు కృష్ణయాదవ్, విజయ్‌రెడ్డి, రవీందర్, రమేష్‌గుప్తా, జంగయ్యయాదవ్, రమేష్, కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు ఖాజామొయినుద్దీన్, అరీఫ్, యూసుఫ్, సాదిక్‌అలీ, ముజుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్‌కు హాజరైన ఎంపీ ఈటల రాజేందర్

రాజ్యాధికారం దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలి



ఘట్‌కేసర్: దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరిగే హక్కును అంబేడ్కర్ కల్పించారని దళిత నాయకుడు బాబురావు అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. మన ఓట్లు మనమే వేసుకుని రాజ్యాధికారం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని చెప్పారు. ఓట్లు మావి, సీట్లు మీవా అన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దాసు, రాందాసు, నర్సింగ్‌రావు, వెంకటేశ్వర్లు, గణేష్, రాము, మహిపాల్, జగదీశ్, శ్రీరామ్, విష్ణు, ఎల్లేశ్, అకిల యాకేష్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘననివాళి

ఘట్‌కేసర్: పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకుడు, మండల కార్యదర్శి సబిత ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ఆయన ప్రాణత్యాగం పోరాట స్ఫూర్తిని నింపిందన్నారు. అందరికీ ఉచిత విద్య, వైద్యం కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు పోచయ్య, సునీతాదేవి, అనిల్, శ్రీను, సునీత, అర్చన, సంజన, దేవకి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో నివాళులర్పిస్తున్న యాదయ్య, సబిత తదితరులు

మురుగు సమస్యను పరిష్కరించండి



రోడ్డుపై పారుతున్న మురుగు

మేడ్చల్: మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లిలోని ముస్లిం బస్తీ అధ్వాన్నంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. బస్తీలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వాన్నంగా మారిందన్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై మురుగు ప్రవాహం , దుర్గంధంతో పాటు దోమలబెడద అధికంగా ఉందన్నారు. అధికారులు ముస్లిం బస్తీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

జవహర్‌నగర్: రూ. వేయి కోట్లతో కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ కళాకారుల వేదిక అధ్యక్షుడు బైరాగి, ప్రధాన కార్యదర్శి వెంకటాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జవహర్‌నగర్‌లో తెలంగాణ కళాకారుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీకేవీ వ్యవస్థాపకులు కామల్ల ఐలన్న హాజరై మాట్లాడారు. కళాకారులను రాజకీయపార్టీలు, ఉద్యమ సంస్థలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వం 500 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి మిగిలిన వారిని రోడ్డున పడేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా ఇప్పటి వరకు కళాకారులను పట్టించుకోవడంలేదని వెంటనే కళాకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. నలిగంటి శరత్, రాచకొండ రమేష్, విష్ణు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న కళాకారులు

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి



పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న బాలయ్యగుప్తా తదితరులు

కీసర: పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని, ఎన్నికల్లో పోటీచేసే ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవాలని వాసవీకన్యకాపరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు బాలయ్యగుప్తా అన్నారు. ఆదివారం కీసరగుట్టలోని కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదానసత్రంలో మేడ్చల్, మల్కాజిగిరిజిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు రమేష్ గుప్తా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బాలయ్య గుప్తా మాట్లాడుతూ..ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సదుపాయాలు ఆర్యవైశ్యులకు అందేలా కృషిచేస్తూ వారి అభ్యున్నతికి తోడ్పడాలన్నారు. అనంతరం తెలుగు నూతన సంవత్సర పంచాంగాన్ని జిల్లా మహాసభ తరఫున ఆవిష్కరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లి శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి నాగేష్‌కుమార్, కోశాధికారి శ్రీధర్, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ అనిల్‌కుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు, మహిళ, యువజన విభాగాల సభ్యులు తదితరులున్నారు.